మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట




# విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

- పేద ప్రైవేట్ టీచర్లకు డబుల్ బెడ్రూం ఇండ్లు
- ప్రైవేట్ స్కూళ్లు బంద్‌లకు మద్దతివ్వొద్దు
- జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ప్రైవేట్ పాఠశాలల్లో చాలీ చాలని జీతాలతో బతుకున్న పేద టీచర్లకు డబుల్ బెడ్రూం ఇళ్లను జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీలు బంద్‌లకు పిలుపునిచ్చినప్పుడు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు బంద్‌కు మద్దతిస్తూ తమ స్కూళ్లను బంద్ చేయడం మానుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్చర్ల కేంద్రంలోని చంద్ర గార్డెన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్చర్ల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అవార్డులు ప్రధానం చేశారు. ఈ నేపథ్యంలోనే అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ, తన దృష్టిలో విద్య అనేది లాభాపేక్ష లేని రంగమని చెప్పారు. తాను విద్యాభివృద్ధి కార్యక్రమాలకే తొలి ప్రాధాన్యత ఇస్తానని, జడ్చర్ల నియోజకవర్గంలోని విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రైవేట్ టీచర్లకు చాలినంత వేతనాలు ఉండవని ఈ కారణంగా వారు అనేక ఇబ్బందులు పడుతుంటారని చెప్పారు. ఈ కారణంగానే ఇంకా అనేక మంది టీచర్లు పేదరికంలోనే ఉన్నారనే విషయం తనకు తెలుసన్నారు. కోవిడ్ సమయంలో ప్రైవేట్ టీచర్లే అందరి కంటే ఎక్కువగా ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. ఇలాంటి వారందరిని దృష్టిలో ఉంచుకుని తమ ప్రభుత్వం కృత్రిమ మేధ సాయంతో పని చేసి రేషన్ కార్డు, హెల్త్ కార్డులను కూడా జారీ చేయబోతోందని తెలిపారు. ప్రభుత్వం టీచర్లయినా, ప్రైవేట్ టీచర్లయినా పిల్లల భవిష్యత్తు పూర్తిగా వారిమీదనే ఆధారపడి ఉంటుందని, టీచర్లు చూపిన బాటలోనే పిల్లలు తమ భవిష్యత్తును మల్చుకుంటారని అభిప్రాయపడ్డారు. అందుకే టీచర్లు పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పెద్ద కార్పోరేట్ స్కూళ్లలో కూడా స్థానికులే టీచర్లుగా ఉంటారని, అక్కడ కూడా అవే పాఠాలు, అవే పరీక్షలు ఉంటాయని తల్లిదండ్రులు తెలుసుకోవాలని, కార్పోరేట్ హంగులు చూసి మోసపోయి ఫీజులను చెల్లించడానికి ఆస్తులను అమ్ముకోవాలన్న ఆలోచనలకు స్వస్తి పలకాలని హితవు చెప్పారు. ఏ పాఠశాలలో బాగాపాఠాలు చెబుతారో తెలుసుకుని ఆ పాఠశాలలో తమ పిల్లలను చేర్చడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జడ్చర్లలోని ఇళ్లులేని నిరుపేదలు ఇంటికోసం దరఖాస్తులు పెట్టుకుంటే వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పించడానికి కృషి చేస్తానని అనిరుధ్ హామీ ఇచ్చారు. లక్ష, రెండు లక్షలు ఇస్తే డబుల్ బెడ్రూం ఇల్లు వస్తుందన్న ప్రచారాన్ని నమ్మకూడదని, డబుల్ బెడ్రూం ఇంటికోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఇచ్చే బంద్ పిలుపులకు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు స్పందించకూడదని, తమ పాఠశాలలను బంద్ చేయకూడదని కోరారు. రికగ్నైజ్డ్ స్కూళ్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అనిరుధ్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అయూబ్, కార్యదర్శి నరేష్, కోశాధికారి గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు శివకుమార్, అశోక్ యాదవ్, నిత్యానందం, బుక్కా వెంకటేశం, మినాజుద్దిన్, బి. వెంకటయ్య పాల్గొన్నారు.



అవార్డులు అందుకున్న ప్రైవేట్ టీచర్లు



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## ఉద్యోగులకు బదిలీలు సహజం

◆ సింగిల్ విండో ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి

**లింగాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** ఉద్యోగులకు బదిలీలు సహజమేనని విధి నిర్వహణలో తాను చేసే పనితీరును బట్టి అక్కడి ప్రజల మనసులో ఉండిపోతారని సింగిల్ విండో ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఎస్సై జగన్మోహన్ అన్నారు. బదిలీపై అలంపూర్‌కు వెళ్లిన మండల వ్యవసాయ అధికారి నాగార్జునరెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఆదివారం లింగాల రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ 12 ఏళ్ల సుదీర్ఘకాలం పాటు లింగాల మండల వ్యవసాయాధికారిగా పని చేస్తూ రైతాంగానికి అండగా నిలిచారని కొనియాడారు. ఎప్పటికప్పుడు ఆధునిక వ్యవసాయ విధానాల గూర్చి వివరిస్తూ రైతులకు వ్యవసాయం పట్ల మక్కువ పెంచుతూ భరోసా కల్పించారని అన్నారు. ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ఏఓ నాగార్జునరెడ్డి విధి నిర్వహణలో ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన భవిష్యత్ మరింత పేరు గడించాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత ఏఓ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ 2012 సంవత్సరం ఏవోగా ఉద్యోగం పొంది లింగాలతోనే తన సర్వీస్ ప్రారంభమైందని గుర్తు చేశారు. ఈ 12 ఏళ్లపాటు అందరి సహకారంతో పని చేయడం వల్లనే ప్రజల మన్ననలు పొందగలిగానని అన్నారు. నా ఉన్నతిని కాంక్షించిన లింగాలను ఎప్పుడు మరిచిపోనన్నారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, రైతులు ఫర్టిలైజర్ డీలర్లు, లింగాల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నారాయణగౌడ్, మాజీ సింగిల్ అధ్యక్షులు కొండల్‌రావు, మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, మండలకాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగుండ్ల రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సింగిల్‌విండో ఛైర్మన్

## నేడు మండల పరిషత్‌లో ప్రజావాణి

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ శాఖల మండలస్థాయి అధికారులు ప్రజావాణిలో తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసుకోవచ్చని ఎంపిడిఓ తెలిపారు.

## హిందూ సమాజ పరిరక్షణకై విశ్వహిందూ పరిషత్

● విహెచ్‌పి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డా. రావినూతన శశిధర్



సమావేశంలో మాట్లాడుతున్న విహెచ్‌పి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డా. రావినూతన శశిధర్

**బిజినపల్లి, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** విశ్వ హిందూ పరిషత్ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తోందని విహెచ్‌పి తెలంగాణ రాష్ట్రకార్యదర్శి, జాతీయ అధికార ప్రతినిధి డా. రావినూత శశిధర్ అన్నారు. జిల్లా విస్తృత సమావేశం ఆదివారం వట్టెం శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం ధ్యాన మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ పెద్దలతో పాటు మండల స్థాయి కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం డా. రావినూతల శశిధర్ మాట్లా డుతూ మన ప్రాచీన విధి విధానాలను రేపటి తరానికి చేరవేయాలంటే విశ్వహిందూ పరిషత్ గ్రామస్థాయి విస్తరించాల్సిన అవసరముందని తెలి పారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు భారతదేశ కళలు, సంప్రదాయాలను భవిష్యత్ తరాలను అందించేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించారు. తిరుమల తిరుపతి లడ్డూ తయారీలో జరిగిన అపచారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో రోజువారి విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. హిందూ దేవాలయాలపై ప్రభుత్వాల పెత్తనం తొలగించాలని, ధార్మిక పరిషత్ ఏర్పాటు చేసి పూజ్య పీఠాధిపతులు, స్వామీజీల మార్గదర్శనంలో దేవాలయాల నిర్వహణ జరగాలని కోరారు. అందుకోసమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చట్టాలు చేయాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు శివయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రకండ అధ్యక్షుడు కర్నాటి తిరుపతయ్య, సుధాకర్, నారాయణరెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

### అధికారుల నిర్లక్ష్యం..

## ఇద్దరు రైతులు మృత్యువాత

- విద్యుత్ స్తంభాలు తీసుకెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ బోల్తా
- స్తంభాలు మీదపడి అన్నదాతలు మృతి
- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న స్థానికులు
- బాధిత కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య

**జడ్చర్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇద్దరు రైతులు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపూర్ శివారులో జాతీయ రహదారిపైపై చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. వ్యవసాయ పొలాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ నిర్మించేందుకు కావాల్సిన విద్యుత్ స్తంభాలను ట్రాక్టర్‌పై తీసుకెళ్తుండగా ట్రాలి బోల్తాపడి ఇద్దరు రైతులు మృతిచెందారు. జడ్చర్ల మండలపరిధిలోని చిన్నఆదిరాల గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల నిర్మించేందుకు విద్యుత్ శాఖ అధికారులకు డీడీలు చెల్లించారు. ఈ క్రమంలో విద్యుత్ స్తంభాలను తీసుకెళ్లడానికి ట్రాక్టర్ తీసుకు రావాలని విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్ సూచించారు. దీంతో వారు గ్రామానికి చెందిన ట్రాక్టర్ తీసుకొని విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి ట్రాక్టర్‌లో 11 స్తంభాలను ఎక్కించి గ్రామానికి బయలు దేరారు. ఈ సమయంలో ట్రాక్టర్‌చిన్నఆదిరాల గ్రామానికి చెందిన రైతుల పబ్బతి జంగయ్య(60), ఎద్దుల జంగయ్య(54) ట్రాక్టర్ ట్రాలీలో కూర్చున్నారు. ఈక్రమంలో గంగాపూర్ శివారులోకి చేరుకో గానే అదుపుతప్పి ట్రాక్టర్ కిందపడడంతో స్తంభాలు రైతుల మీద పడడంతో పబ్బతి జంగయ్య అక్కడి కక్కడ మృతిచెందాడు. తీవ్ర గాయాలపాలూన ఎద్దుల జంగయ్య దవాఖానలో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. అయితే విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇద్దరు రైతుల మృత్యువాత పడ్డట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి కొండేడు సబ్ స్టేషన్‌కు చేరాల్సిన స్తంభాలు జడ్చర్లలో ఎలా దించుతారని, రైతుల వద్దకు చేరాల్సిన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే రైతులు ప్రాణాలు బలైనట్లు చెబుతున్నారు. విద్యుత్ ఉన్నతాధికారులు ఇష్టా రీతిగా మాముళ్ల మత్తులో ఉంటున్నారని, అందుకే కాంట్రాక్టర్ల తమ ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.



స్తంభాల కింద జంగయ్య మృతదేహం

**బాధిత కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి: మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య**

విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రైతుల ప్రాణాలు పోయాయని మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య ఆరోపించారు. మృతుల కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మృతిచెందిన జంగయ్య మృతదేహాన్ని జడ్చర్ల దవాఖానలోపరిశీలించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించారు.



## సమాజ మనుగడలో విద్య వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది

● గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** సమాజ మనుగడలో విద్యా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సన్మానం చేశారు. గద్వాల జిల్లా కేంద్రంలోని రాంప్రసాద్ బ్యాంకెట్ హాల్‌లో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి ప్రైవేట్ పాఠశాల జిల్లా అధ్యక్షులు బాబునాయుడు, గౌరవ అధ్యక్షులు బీచుపల్లి పుష్పగుచ్ఛం ఇచ్చి సభ ప్రాంగణంలోకి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణ సరస్వతి దేవి చిత్రపటానికి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి మెమొంటో ప్రశంసా పత్రంను అందజేశారు. ఎమ్మెల్యేకి జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు శాలువా మెమొంటో తో ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు బాబునాయుడు మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ప్రభుత్వ స్కూల్స్ ప్రైవేటు స్కూల్స్ రెండు కండ్లలాంటివని చెప్పారు. ప్రైవేట్ స్కూల్లో ప్రస్తుతం టెక్నాలజీ పరంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గద్వాలలో ప్రవేట్ స్కూల్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యా బోధనను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముందుగా ప్రైవేట్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానం పొందుతున్న ఉపాధ్యాయులకు ఆర్థిక శుభాకాంక్షలు గద్వాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ముందుగా విద్యా రంగం అభివృద్ధి చెందాలని విద్యతోనే ప్రతిదీ సాధ్యమవు తుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవడం వల్ల నియోజకవర్గంలో కొత్త, కొత్త రకమైన వ్యాపార సంస్థలు ఉద్యోగాలు టెక్నాలజీ పరంగా నూతన అభివృద్ధి రావడానికి అవకాశం కలుగుతుందన్నారు. ప్రైవేట్ స్కూల్ పైన కొంతమంది అపనిందలు వేస్తూ ఉంటారు. వాటిని పట్టించుకోవద్దండి అన్నారు. సమాజంలో ఒకరు బాగుపడుతున్నారంటే మరొకరు వారి నాశనాన్ని కొరకు కృషి చేస్తుంటారన్నారు. ఒక విద్యా వ్యవస్థ నడపాలంటే చాలా కష్టమైనదని ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం ఎంతో కష్టపడాల్సిన ఉంటుందన్నారు. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం లో ప్రస్తుతం విద్యార్థులు ఇంగ్లీష్ బోధన, కంప్యూటర్ వంటి విద్యను విద్యార్థులకు అందిస్తున్నారు. ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల చిన్న, చిన్న సమస్యల ఉన్నాయి. వాటిని అసోసియేషన్ ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం సమావేశం నిర్వహించుకుని ఆ సమస్యలను పరిష్కరించుకునే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేకమైన శ్రద్ధ వహించి విద్యార్థుల భావి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. అప్పుడే గద్వాల నియోజకవర్గంలో విద్యారంగంలో ముందు స్థానంలో ఉంటుంది. అనేకమైన సంస్థల కూడా గద్వాల అగ్రస్థానంలో ఉంటుంది. అనేకమైన సంస్థల కూడా గద్వాల అగ్రస్థానంలో నిలిచే విధంగా అవకాశం వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణరెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జడ్పీటిసి రాజశేఖర్, నాయకులు కురుమన్న, నరేందర్‌రెడ్డి, జిల్లా ప్రైవేట్ అసోసియేషన్‌అధ్యక్షుడు బాబు నాయుడు, గౌరవ అధ్యక్షుడు బీచుపల్లి, కార్యవర్గ సభ్యులు, ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు ఉన్నారు.



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

## కష్టపడితే ఫలితం

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ● ట్రైకార్ ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్‌కు సన్మానం



బెల్లయ్య నాయక్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** కష్టపడే తత్వం ఉన్న ప్రతి ఒక్కరికి ఫలితం ఉంటుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ట్రైకార్) ఛైర్మన్ డా. తేజావత్ బెల్లయ్య నాయక్‌లను లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1976లో బంజారాలు సంఘటితంగా ఉద్యమం చేస్తే నాడు రిజర్వేషన్ సాధన సాకారం జరిగిందని, ఈ లంబాడి జాతి వెనుకబాటు తనాన్ని రూపుమాపేందుకు మళ్లీ బెల్లయ్యనాయక్ నాయకత్వంలో మా తండాలో మా రాజ్యం అనే నినాదంతో మారుమోగిందని ఆయన స్పష్టం చేశారు. ఒక లక్ష్యసాధన కోసం, తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిస్వార్థంగా 5 వేల కి.మీ. పాదయాత్ర చేసి, తెలంగాణ భావజాలాన్ని ప్రజలకుఅందించిన గొప్ప నాయకుడు బెల్లయ్యా నాయక్ అని కొనియాడారు. కోట్లమంది లంబాడి జాతి మాట్లాడే లంబాడీ భాషకు ఉన్న లిపి రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. మాతృభాషలో చదువుకొంటే ఎన్నో లాభాలు ఉన్నాయని, 8వ షెడ్యూల్‌లో లిపిని చేర్చితే పిల్లలు చదువుకునే పాఠ్య పుస్తకాలు కూడాలంబాడి భాషలోనే ఉంటాయని, అంతేకాదు మన సంస్కృతి, మన సాంప్రదాయం ప్రపంచానికి పరిచయం చేయడానికి కూడా ఈ లిపి ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. బెల్లయ్యనాయక్ చట్ట సభల్లో ఉండిఉంటే ఎస్సీ, ఎస్టీ, బిసిల గొంతు వినిపించే వారని, భవిష్యత్తులో ఆయన ఇంకా ఉన్నత పదవులను అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ట్రైకార్ ఛైర్మన్ డా. తేజావత్ బెల్లయ్య నాయక్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్‌ఆనంద్‌గౌడ్, డా. సుజాత బెల్లయ్యనాయక్, ముడావత్ రాంబల్‌నాయక్, ముడావత్ రఘు నాయక్, కైలాశ్‌నాయక్, అంజయ్యగౌడ్, ఇస్లావత్ చందర్ నాయక్, రాములునాయక్, రాజునాయక్, డాక్యానాయక్, తులసిరాం నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

## కర్ణాటక మంత్రిని కలిసిన కృష్ణా ఎంఈఓ

**కృష్ణ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** మండల ఎంఈఓ కర్ణాటక చిన్న నీటి పారుదల, శాస్త్ర సాంకేతిక మంత్రి బోసు రాజును మర్యాద పూర్వకంగా కలిసి కృష్ణా మండల పరిసర ప్రాంతాలలో చదివిన విద్యార్థుల పై చదువుల కొరకు విద్యార్థులు కర్ణాటకకు వెళ్లినప్పుడు వీరికి హాస్టల్‌లో ప్రవేశం కల్పించడం కోసం తెలంగాణా ప్రభుత్వం జారీ చేసిన కుల, ఆదాయ ధృవపత్రాలను పరిగణించాలని ఇతర ఇబ్బందులు కలగకుండా హాస్టల్‌లో ప్రవేశం కల్పించి ఉన్నత చదువులు చదవటానికి అవకాశం కల్పించాలని కోరుతూ విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రామలింగప్ప, గౌరవ అధ్యక్షులు నిజాముద్దిన్, నాగభూషణం, ప్రధాన కార్యదర్శులు గడినాడు కన్నడ సంఘం కృష్ణలు పాల్గొన్నారు.

## చేప పిల్లలను పరిశీలించిన జిల్లా ఫిషరీస్ టెక్నికల్ కమిటీ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** జిల్లాలోని కుంటలు, చెరువులు, రిజర్వాయర్‌లో ప్రభుత్వం అందించే చేప పిల్లలకు ఇద్దరు టెండర్లు వేయడం జరిగింది. అందులో భాగంగా ఇద్దరు ఫిష్ సీడ్ పాండ్స్‌ను ఆదివారం కైకలూరులో పరిశీలించారు. ఫిష్ సీడ్‌ను పరిశీలించిన వారిలో నారాయణపేట జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎ. కాంత్‌కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారివెంకయ్య, జిల్లా వెటర్నరీ అధికారి ఈశ్వర్‌రెడ్డి, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్ పాల్గొన్నారు.

## మాంసం దుకాణాల తనిఖీ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** పట్టణంలోని మాంసం దుకాణాలను ఆదివారం మున్సిపల్ కమిషనర్ సునిత ఆదేశానుసారం మున్సిపల్ అధికారులు మాంసం దుకాణాలను తనిఖీ చేశారు. కలుషిత మాంసాన్ని అమ్మితే కఠిన చర్యలు తప్పవని మటన్ షాపుల నిర్వాహకులను హెచ్చరించారు. ఈ తనిఖీలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ చెన్నకేశవులు, వార్డు ఆఫీసర్ ఆంజనేయులు, జవాన్, నరేష్‌లు పాల్గొన్నారు.



## కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు తగ్గిన వరద ఉధృతి

**-1 షెట్టర్ తెరచి దిగువకు నీటి విడుదల -32.4 ఫీట్లకు చేరిన నీటి నిల్వ**



నీటితో కళకళలాడుతున్న కోయిల్‌సాగర్ ప్రాజెక్టు

**దేవరకద్ర, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** వర్షం కురవడంతో జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌కు ఆదివారం వరద ఉధృతి బాగా తగ్గింది. దీంతో కేవలం ప్రాజెక్టు 1 షెట్టర్‌ను మాత్రం ఫీటు ఎత్తు తెరచి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టుకు 13 షెట్టర్లు ఉన్నాయి.అందులో 1 షెట్టర్‌ను మాత్రమే తెరిచారు.అయితే ముందు జాగ్రత్తగా ఈ నెల1న ప్రాజెక్టు 11 షెట్టర్లను తెరిచి నీటిని దిగువకు వదలడం ప్రారంభించారు. రోజు రోజుకు ప్రాజెక్టులోకి వచ్చి చేరే నీటి ఉధృతి క్రమేపి తగ్గు ముఖం పట్టింది.కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు.ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు 32.4 ఫీట్లకు వచ్చి చేరింది.వర్షాలు తగ్గడంతో ప్రాజెక్టులోకి వచ్చి చేరే అంకిళ్ళ, కోయిలకొండ పెద్ద వాగుల నుండి నీరు ప్రాజెక్టులోకి పెద్దగా వచ్చి చేరడం లేదు.దీంతో ప్రాజెక్టులో నీటి స్థోమత తగ్గింది. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరడంతో కోయిల్‌సాగర్‌కు జలకళ వచ్చింది. జలసవ్వడి చూపరులను మంత్రముగ్దులను చేస్తుంది.ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో కనుచూపు మేర నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరిందని తెలుసుకొన్న పర్యాటకులు ప్రాజెక్టును చూడటానికి అధికసంఖ్యలో కోయిల్‌సాగర్‌ను చూడటానికి తరలివస్తున్నారు.

## నేడు కౌకుంట్ల మండలానికి ఎమ్మెల్యే రాక

**దేవరకద్ర, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలానికి సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి వస్తున్నారు.ఈ సందర్భంగా మండలంలోని ముచ్చింతలలో ఉదయం 11.30లకు చెక్‌డ్యాంను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.అలాగే అదే మండలంలోని అప్పంపల్లిలో 12.30లకు మరోచెక్‌డ్యాంను కూడ ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.

## పిఆర్‌టియుటిఎస్ పెబ్బేర్ మండల నూతన కమిటీ ఎంపిక

**పెబ్బేరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వనపర్తి జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ ఎన్నికల ప్రతినిధి ఎస్ రామచంద్రుడు ఆధ్వర్యంలో పిఆర్‌టియుటిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా పిఆర్ టియు టిఎస్ అధ్యక్షులు వరప్రసాద్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరిగింది.కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ పెబ్బేర్ మండల నూతన కమిటీకి అధ్యక్షులుగా దాసరి చిన్న రాములు ప్రధాన కార్యదర్శిగా బొల్లరి దుర్గాప్రసాద్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతన అధ్యక్షులు దాసరి చిన్న రాములు మాట్లాడుతూ పెబ్బేరు మండలంలోని ఉపాధ్యాయులకు సేవ చేయడం కోసం నా వంతు కృషిచేస్తానని, ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం, ఉపాధ్యాయ సమస్యలపై ఎటువంటి పోరాటానికైనా సిద్ధమని, తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి వరప్రసాద్, వనపర్తి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్, పెబ్బేరు మండల మాజీ అధ్యక్షులు డి దయానంద్, ఉపాధ్యక్షులు కృష్ణయ్య గౌడ్, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు వి రాజు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ నాయుడు, చిన్నంబావి మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు, మహేష్, నాగరాజు, శ్రీనివాసులు, రాఘవేంద్రసాగర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో ముందుకు వెళ్తే విజయం తథ్యం

**-స్విట్స్ కళాశాల జయంతీ ఎడ్యూకేషన్ సొసైటి అధ్యక్షుడు బాలీశ్వర్**



కార్యక్రమానికి హాజరైన అతిథులు

**దేవరకద్ర, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** విద్యార్థులు ఓ లక్ష్యంతో ముందుకు వెళ్తే వారికితప్పక విజయం వరిస్తుందని స్విట్స్ ఇంజనీర్ కళాశాల జయంతి ఎడ్యూకేషన్ సొసైటి అధ్యక్షుడు బాలీశ్వర్ అన్నారు. దేవరకద్ర మండలం చౌదర్‌పల్లి స్విట్స్ ఇంజనీర్ కళాశాలలో సిఎస్ఈ విభాగంలో ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్విట్స్ కళాశాల జయంతి ఎడ్యూకేషస్ సొసైటి అధ్యక్షుడు బాలీశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కళాశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు గొప్ప స్థానాలను అధిరోహించాలని ఆయన అకాంక్షించారు.ఇ ంజనీర్ విద్యకు మంచి భవిష్యత్తు ఉందన్నారు.సొసైటీ ఉపాధ్యక్షుడు లక్ష్మీకీంత్‌రెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి కన్నవారికి మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెట్టాలన్నారు.కళాశాల వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కళాశాల డీన్ సుధాకర్ కే.మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలంటే చదువే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలని సూచించారు.డ్రగ్స్,ర్యాగింగ్ వంటి వాటకి దూరంగా ఉండాలన్నారు.కళాశాల ప్రిన్స్‌పాల్ పి.సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు సోషల్ మీడియాకు ఎక్కువ సమయాన్ని కెటాయిస్తు చదువుపై ఆసక్తి అంతగా కనబర్చడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు.ఇది మంచి పద్ధతి కాదన్నారు.కాకపోతే వాటిలో కేవలం మంచిని మాత్రమే స్వీకరించాలన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.అలాగే గత ఏడాది టాటా కన్సటెన్సీలో రూ.8లక్షల నుంచి 10లక్షల వరకు వార్షిక వేతనంతో ఉపాధి పొందిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు.విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి.ఈ కార్యక్రమంలో సిఎస్ఈ విభాగం అధిపతి కే.శ్రవణ్ కుమార్‌లతో పాటు ఆయా విభాగాల అధిపతులు,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బండల వెంకట్‌రాములు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్‌రాములు

**గద్వాల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా బండల వెంకట్‌రాములు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం పట్టణంలోని కేఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఫుట్‌బాల్ సెక్రటరీ, అబ్జర్వర్ జి.పి ఫాల్గుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుట్‌బాల్ సెక్రటరీ జి.పి ఫాల్గుణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గద్వాల జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన బండల వెంకట రాములు కి అభినందనలు తెలుపుతూ అంకిత భావంతో పనిచేయాలని జిల్లాలో ఫుట్‌బాల్ అభివృద్ధి తోడ్పడాలని అన్నారు. రానున్న రోజుల్లో గద్వాలలో కాకుండా రాష్ట్రంలో కూడ గద్వాల పేరు తెచ్చేలా సీనియర్ క్రీడాకారులు తీర్చిదిద్దేలా కృషి చేయాలని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలని, క్రీడాకారులు ఎదుగుదలకు జిల్లా అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందనా అన్నారు. గద్వాల జిల్లాఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వి.విజయ్‌కుమార్, కోశాధికారిగా పి.త్యాగరాజు, ఉపాధ్యక్షులుగా ఎండి, బషీర్, కే.వెంకట్రాములు, ఎల్.విష్ణు, పి.నవీన్,పి.తిరుమలేశ్, జగన్‌లు ఎన్నికయ్యారు. అసిస్టెంట్ సెక్రెటరీ కే.శివ, నాగరాజు, ఎం.నగేశ్, కే.మధులు ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రెటరీగా వి.శ్రీనివాస్ రెడ్డి, టి.వెంకటేశ్, పి.ప్రశాంత్ గౌడ్, రాజారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఆనంద్‌కుమార్, కే.చక్రదర్, ఝాడే శ్రీను,లీగల్ అడ్వైజర్‌గా పూజారి శ్రీధర్, బండల పాండు, కార్యవర్గ సభ్యులుగానల్లన్న,పి.హాలిమ్,ఎం.చిన్న,కిరణ్, టి.రాజసింహ,శ్రీను,హోంగార్డు, రామకృష్ణ, రాబిన్, విజయ్, క్రిష్ణ, వెంకటేశ్, భద్ర, జయరాంలు, ఈకార్యక్రమంలో డివైఎస్ఓ ,బీఎస్ ఆనంద్, ఎస్ జీఎఫ్ సెక్రెటరీ పి.జితేందర్, సీనియర్ క్రీడాకారులు,ఎస్‌వి 4నారాయణ,త్యాగరాజు, బషీర్, విష్ణు ఉన్నారు.

## నేడు వైద్య శిబిరం

**ఉప్పునుంతల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** నేడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మోహన్‌లాల్ తెలిపారు. ఈనెల 17 నుండి మండలంలో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా 27 గ్రామ పంచాయతీలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు నేడు ఉదయం 11 గం.లకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మోహన్ లాల్ తెలిపారు. జిల్లా వైద్య అధికారి, సిహెచ్‌సి వారి ఆదేశాల మేరకు నిర్వహించే వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ మోహన్‌లాల్ కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

**వెల్దండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2006-2007లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందించి గురువుల ఆశీర్వాచనం తీసుకున్నారు. పూర్వ విద్యార్థులు అనాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకొని ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం యాదగిరి, ఉపాధ్యాయులు జగన్మోహనాచారి, శ్యాంసుందర్, రామనాథం, దశరథం, పూర్వ విద్యార్థులు షరీఫ్, జిలానీ, శ్రీనివాసులు, భీమరాజు, మల్లేష్ పాండు, అశోక్, చంద్రశేఖర్, గీత, పార్వతమ్మ, భీమమ్మ, మంజుల, బాలమణి, లావణ్య తదితరులు ఉన్నారు.

# పట్టణాభివృద్ధే లక్ష్యం

- **పారిశుద్ధ్యం, మౌలిక వసతులకు ప్రాధాన్యత : మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్**
- **అక్షర కాలనీలో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మున్సిపల్ ఛైర్మన్**



సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ స్పష్టం చేశారు. తాను ఛైర్మన్‌గా ఎన్నికైనప్పటి నుంచి నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా 5వ వార్డు అక్షర కాలనీలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ వాసులు తమ సమస్యలపై వినతి అందజేయగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, డిసిసిబి వైస్ ఛైర్మన్ కోరమోని వెంకటయ్య, కౌన్సిలర్ వనజ వెంకటయ్య, ఎదిర శివశంకర్, కౌన్సిలర్లు ప్రశాంత్, పాషా, మోసిన్, ఇతర పెద్దలు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరుచ్చివాహనంపై ఊరేగిన శ్రీవెంకటేశ్వరస్వామివారు



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

**దేవరకద్ర, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది.ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు.అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవి భూదేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులుమన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా మల్లు నరసింహ్మారెడ్డి



మల్లు నరసింహ్మారెడ్డికి స్వీటు తినిపిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**దేవరకద్ర, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్‌గా కోటకద్రకు చెందిన మల్లు నరసింహ్మారెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు సిఎంఓ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.మహబూబ్‌నగర్ మండలం కోటకద్రకు చెందిన మల్లు నరసింహ్మారెడ్డి సీనియర్ కాంగ్రేస్ నేత.1986లో దేవరకద్ర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన 10వ తరగతి పూర్తి చేశారు.ప్రస్తుతం ఆయన మహబూబ్‌నగర్ మండలం కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇంత వరకు ఆయన కాంగ్రేస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా కూడ పని చేశారు.కాంగ్రేస్ పార్టీకి నరసింహ్మారెడ్డి చేస్తున్న సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్‌గా అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా మల్లు నరసింహ్మారెడ్డి మాట్లాడుతూ తనపై పెట్టుకొన్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తానన్నారు.తనను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నంశ్రీనివాస్‌రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు జి.మదుసూధన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మల్లు నరసింహ్మారెడ్డి:** మహబూబ్‌నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్‌గా నియమించినందుకు మల్లునరసింహ్మారెడ్డి మహబూబ్‌నగర్‌ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలసి సన్మానించి,పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లు నరసింహ్మారెడికి స్వీట్ తినిపించి ఎమ్మెల్యేయెన్నం శ్రీనివాస్‌రెడ్డిశుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోటకద్రలో మల్లు నరసింహ్మారెడ్డికి సన్మానం:** జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ మల్లు నరసింహ్మారెడ్డి స్వగ్రామ మైన మహబూబ్‌నగర్ మండలం కోటకద్రలో ఆదివారం నరసింహ్మారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**కాలనీల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టిన కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి**



పిచ్చి మొక్కలను తొలగింపజేయిస్తున్న కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి

**జడ్చర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** మన కాలనీ మన పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీలోని 24వ వార్డులో కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి పర్యటించారు. అల్మాస్ కాలనీ, విద్యానగర్ కాలనీలోని వివిధ ప్రాంతాలలో పిచ్చి మొక్కలను జెసిబి సాయంతో తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. వర్షం కురిసినప్పుడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నందున కరెంటు వైర్లకి తాకి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. అలాగే కాలనీలో వివిధ ప్రాంతాల్లో రోడ్లపై గుంతలను మట్టితో పూడ్చి మరమ్మతు చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే తడిచెత్త,పొడిచెత్త వేరుచేసి మున్సిపాలిటీ సిబ్బందికి అందజేయాలన్నారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై చెత్త రహిత వార్డుగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే మున్సిపల్ అధికారులను సిబ్బందిని, వార్డు కౌన్సిలర్‌గా తనను సంప్రదించాలని తెలియజేశారు. ఆయన వెంట కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## భారీ వర్షాలకు గుంతలు పడ్డ రోడ్డు!

**◆ ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు ◆ గుంతలకు కనీసం మరమ్మత్తులు చేపట్టిన అధికారులు**



భారీ వర్షాలకు మండల కేంద్రంలో గుంతలు పడ్డ రోడ్డు



గుంతలు పడ్డ రోడ్డుకు కనీస మరమ్మతులు చేపట్టాలని నిరసన వ్యక్తం చేస్తున్న బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, గ్రామ ప్రజలు

**ఇటిక్యాల సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** గత ఆగష్టు సెప్టెంబర్ నెలలో బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా భారీ వర్షాలు కురువడంతో ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గల వాగు రోడ్డు మోకాలి లోతులో గుంతలు పడ్డాయి. మోకాలి లోతులో పడ్డ గుంతలకు కనీస మరమ్మతులను పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు లేదా గ్రామ పంచాయతీ నుం డి అయిన మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు వాపోతున్నారు. గత్యంతరం లేక ఆటోలలో, ద్విచక్ర వాహనాలలో అవస్థలు పడుతూ ప్రయాణిస్తున్నారు. చెరువు నుండి భారీ వర్షాలు కురిసిన సమయంలో చెరువులో నుండి వరద నీరు వాగు కల్వర్టు పైన ఉధృతంగా ప్రవహించగా ఈ సమయంలో రోడ్డు గుంతలు మయంగా మారిపోయింది. రాత్రి వేళలో చాలామంది ద్విచక్ర వాహనదారులు కిందపడిన ఘటనలు కూడా ఉన్నాయి. ఈ రహదారిపై ఉదండాపురం సాతర్ల, వావిలాల, రేపల్లె, షాబాద్, చాగాపురం, శాంతినగర్, తదితర ప్రాంతాలు గ్రామాల నుండి ఈ రోడ్డుపై వివిధ పనులు నిమిత్తం ప్రయాణిస్తుంటారు. భారీ వర్షాలకు గుంతలు పడ్డ రోడ్డును కనీస మరమ్మతులు చేపట్టాలని 3 రోజుల క్రితం జిల్లా బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు కూడా గుంతలు పడ్డ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. కనీస మరమ్మతులు చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు తొలిగించాలని వారు అధికారులను కోరారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**పెబ్బేరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పల్లపురెడ్డి రాంరెడ్డి ఫంక్షన్ హాల్ నందు మాజీ ఎంపీపీ శోబారాందేవ్ రెడ్డి మనవరాలు బర్తడే వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. శ్రీరంగాపురం పట్టణ కేంద్రానికి చెందిన ఖాదర్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, బున్నదిపురం నరేందర్, కంచిరావుపల్లి జైపాల్ రెడ్డి, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, విజయ్ గౌడు, ఆశన్న నాయుడు ,కృష్ణయ్య, ఎండి ముస్తుక్, రాజు రెడ్డి, సురేష్, పిఆర్ఓ ధశరాజుల భాస్కర్,రాముడు ,గంధం అంజి,సోషల్ మీడియా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి

**ఖిల్లాఘణపురం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మండలంలోని చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.పోలీసులు గ్రామస్తుల కథనం ప్రకారం బాలాజీ పేట గ్రామానికి చెందిన ఉప్పరపల్లి బాలరాజు 52 సంవత్సరములు శనివారంసాయంత్రం నాలుగు గంట ప్రాంతంలో ఇంటి నుండి చేపల వేటకు వెళ్లి రాత్రి 7 అయిన ఇంటికి తిరిగి రాలేదు బాలరాజు ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య తెలిసిన వాళ్లను కలిసి గ్రామ సమీపంలోని కొండకుంటకు వెళ్లి చూడగా చేపలు విసిరే వల కాళ్లకు చుట్టుకుని ప్రమాదవశాత్తు కుంటలో మునిగి మృతి చెందినట్లు ఉరకడి భార్య అలివేలు తెలిపారు.మృతుడి భార్య ఆదివారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిశవాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## బోడ గట్టుపై పులి సంచారం దృశ్యాన్ని చిత్రీకరించిన గ్రామ యువకులు

**ఖిల్లాఘణపురం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మిల్కిమియన్నపల్లి ,అల్లమాయపల్లి ఈర్లతాండ,గ్రామాలకు మధ్యలో ఉన్న బోడగట్టుపై ఆదివారం ఉదయం పులి సంచరిస్తున్న దృశ్యాన్ని గ్రామానికి చెందిన అసనాపురం గణేష్,బిక్షపతి, మహమ్మద్ చోటు సెల్ ఫోన్లో చిత్రీకరించారు. పులి సంచిరిస్తున్న బోడగట్టు పైన కనబరిచిన మూడు గ్రామాలకు దగ్గరగా ఉండం బీటీ రోడ్డు ఉండడంతో ఆయా గ్రామాలకు చెందిన రైతులు యువకులు భయాందో ళనలకు గురవుతున్నారు. ఏడాది క్రితం ఇదే బోడగట్టుపై దాదాపు 15 రోజులపాటు రెండు చిరుతపులులు ఆవాసం ఏర్పాటు చేసుకున్నాయి. ఈ దృశ్యాలను గ్రామ యువకులు రైతులు చిత్రీకరించి అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.చిరుతపులులు సమీపంలోని రెండు పశువులను గొర్రెల పై దాడులు చేశాయి. అటవీ శాఖ అధికారులు బోనులు ఏర్పాటు చేసిన కూడా చిరుతపులిని బంధించలేకపోయారు.మళ్లీ ఆదివారంరోజున ఏకంగా పులిసంచిరిస్తున్న దృశ్యాన్ని గ్రామస్తులు చిత్రీకరించడంతో మూడు గ్రామాలకు చెందిన ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి పులిని బంధించాలని వేడుకుంటున్నారు.

## మంత్రి కుటుంబసభ్యులను పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే



పురుషోత్తమ్‌రెడ్డికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి

**దేవరకద్ర, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లో ఆదివారం పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి పరామర్శించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి మంత్రి ఇంటికి వెళ్ళి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి పురుషోత్తమ్‌రెడికి నివాళులు అర్పించారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం




మున్సిపల్ కార్మికులకు డ్రెస్ కోడ్‌లను పంపిణీ చేసిన చైర్మన్ కేశవ్, కమిషనర్ దశరథం, కౌన్సిలర్ జయశ్రీ

**గద్వాల సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా వారి ఆధ్వర్యంలో గద్వాల మున్సిపాలిటీ శానిటేషన్ , వాటర్ వర్క్స్ పారిశుద్ధ్య కార్మికులకు సిబ్బందికి డ్రెస్ కోడ్ కిట్స్ లను మున్సిపాల్ చైర్మన్ బి.యస్.కేశవ్, కమిషనర్ దశరథం, మున్సిపల్ కౌన్సిలర్ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గద్వాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు కృషి చేస్తున్న గద్వాల మున్సిపాలిటీ పారిశుద్ధ్యకార్మికుల సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జయశ్రీ, శ్రీమన్నారాయణ, మహేశ్,నాగరాజు, కాంగ్రెస్ పార్టీ గద్వాల టౌన్ అధ్యక్షులు ఇషాక్ పార్టీ నాయకులు కోటేశ్, సురేశ్, మున్సిపల్ అధికారులుపారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తల్లి విగ్రహ ఏర్పాటుకు సహకరించడండి



విలేకరులతో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారులు

**ఆత్మకూర్ సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో తెలుగు తల్లి విగ్రహ ఏర్పాటు కోసం రాజకీయాలకతీతంగా అందరూ సహకరించాలని తెలంగాణ ఉద్యమకారులు ఆసియన్ రాజ్ కిరణ్ కురుమూర్తి తదితరులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు అదివారం రోజు ఆత్మ కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల కోసం కూడా తుఫాను నిర్మించేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలకు అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలగుదనాన్ని ఉట్టిపడేలా ఆత్మకూరు నడిబొడ్డున తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం ఇప్పటికే పలువురు రాజకీయ ప్రముఖులను కలిసి విజ్ఞప్తులు చేశామని ఈ మేరకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకతీతంగా తెలంగాణ తెలుగుతల్లి విగ్రహ ఏర్పాటు, ఉద్యమంలో అమరులైన వారి జ్ఞాపకార్థం స్తూపం నిర్మాణాన్ని కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి విగ్రహ ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలకు సంపూర్ణ మద్దతు తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విదేశీ విద్యనభ్యసించే విద్యార్థికి ఆర్థిక సాయం

**వెల్దండ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన మిర్యాల రాజు విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు వెళ్తున్న సందర్భంగా ఆదివారం సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థి విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు.కార్యక్రమంలోనాయకులు పుల్లయ్య, తిరుపతిరెడ్డి యాదయ్య, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.



విద్యార్థికి ఆర్థిక సహయం అందజేస్తున్న దృశ్యం

## నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ


నిరుపేదలకు సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** గుంజు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు, బట్టలు తదితర సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని మండలంలోని కొత్లాబాద్ గ్రామ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి తెలిపారు. ఆదివారం గ్రామంలోని రామాంజనేయస్వామి దేవాలయంలో గుంజు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పెరికివీడు రమేష్ ముదిరాజ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నిరుపేదలకు గ్రామ ఎంపిటిసి రాజిరెడ్డితో కలిసి నిత్యావసర సరుకులు, బట్టలు తదితర సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి మాట్లాడుతూ సేవాగుణం అలవర్చుకున్న గుంజు స్వచ్ఛంద సంస్థ మండల ప్రతినిధి పెరికివీడు రమేష్ ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో చేపట్టి నిరుపేదలను ఆదుకోవాలని ఆయన కోరారు. మండలంలో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం ఇదే తొలిసారి అన్నారు. గుంజు స్వచ్ఛంద సంస్థ నిరుపేద ప్రజలను ఆదుకోవడంలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో గుంజు స్వచ్ఛంద సంస్థ సభ్యులు శంకర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా తురక కాశలు ఎదగాలి

◆ నూతన జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం అధ్యక్షులు సయ్యద్ జుబేర్


జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 29 ప్రభాత వార్త:** ఉమ్మడి జిల్లాలోని తురక కాశలు ఆర్థికంగా, సామాజి కంగా ఎదగాలని ఉమ్మడి జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు సయ్యద్ జుబేర్ కోరా రు. ఆదివారం మండలంలోని సీతారాంపేట గ్రామంలో జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం నూతనకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ జుబేర్, ఉపాధ్యక్షులుగా ఖాజ, ప్రధాన కార్యదర్శిగా గౌస్, సహాయ కార్యదర్శిగా జబ్బార్, కోశాధికారిగా మహ్మద్ ఖాసిం, గౌరవ అధ్య క్షులుగా దలాల్ హుస్సేన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు సయ్యద్ జుబేర్ మాట్లాడుతూ తురక కాశల అభివృద్ధికై తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తురక కాశలు ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అందించాలని ఆయన కోరారు. సమావేశంలో మహబూబ్, మౌలాలి, పాషాబాయ్, కమ్ము బాయ్, హసన్‌భాయ్, ఇక్బాల్, అబుబాకర్, ఖాజాభాయ్, కాశీం, ఇమామ్ సాబ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశానుసారం రోడ్డు బాగు చేయించిన యూత్ అధ్యక్షుడు


రోడ్డు మరమ్మతు పనులు చేయిస్తున్న దృశ్యం

**మూసాపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు నంది పేట గ్రామానికి చెందిన నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు సూదిలక్ష్మి కాంత్‌రెడ్డి తన సొంత ఖర్చుతో రాచాల గ్రామం నుంచి నందిపేట గ్రామం వరకు నాగయ్యపల్లి మీదుగా ఉన్న మట్టి రోడ్డు గుంతలు పడి కంకర రాళ్ల ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రెండు గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆలోచించి మరమ్మత్తు పనులను ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నందిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల రామిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్‌కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నందిపేట గ్రామ అధ్యక్షులు మేకల భాస్కర్, రాచాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము పాల్గొన్నారు.

## ఒలంపిక్స్ నూతన అధ్యక్షుడిని సన్మానించిన మూసాపేట ముదిరాజ్ సంఘం



**మూసాపేట, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా ఒలంపిక్స్ నూతన అధ్యక్షు లుగా ఎన్నుకోబడ్డ ఎన్‌పి వెంకటేష్‌ను ఆదివారం మూసాపేట మండలం ముదిరాజ్ సంఘం నాయకులు పూలమాల, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాయవాది ఎన్‌పి వెంకటేష్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జిల్లా ఒలింపిక్స్ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ముదిరాజ్ సంఘ సభ్యుల తరపున సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాగ్గి కృష్ణయ్య, చక్రాపూర్ లక్ష్మీనారాయణ, వేముల మాజీ ఎంపిటిసి యాట సత్యనారాయణ, సుధాకర్, రాజు, సునిత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో బంగారు భవిష్యత్


షూటింగ్ బాల్ ఎంపికలను ప్రారంభిస్తున్న దృశ్యం

**మక్తల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** క్రీడలలో విశేషంగా రాణించడం ద్వారా బంగారు భవిష్యత్తు ఉంటుందని మక్తల్ ఎస్ఐవై భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. పట్టణంలోని మిని స్టేడియంలో ఆదివారం షూటింగ్ బాల్ ఎంపికలను ఆయన ప్రారంభించారు. క్రీడల వలన చాలా లాభాలు ఉన్నాయని స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని, మానసిక ఉల్లాసము, శారీరక దృఢత్వం, సంపూర్ణ ఆరోగ్యము, సమాజంలో గౌరవం ఉంటుందని ఆయన అన్నారు. ఈ పోటీలలో దాదాపు 200ల మంది క్రీడాకారులు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన వారిని అక్టోబర్ 3 నుండి 5 వరకు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతామని షూటింగ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొండయ్య, రఘుప్రసన్నభట్, శరణప్ప, పిడిలు, పీఈటీలు విష్ణువర్ధన్, ఎన్. రాఘవేందర్, రమేష్‌కుమార్, దామోదర్, మీనాకుమారి, బి.పుష్ప, పి.సౌమ్య, శ్రీవాణి, బి.దీప, శ్రీలత, అనిత, సాయి, విష్ణువర్ధన్, ఉమాదేవి, స్వరూప, పుష్పలత, రేణుక, 200ల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

క్రీడా విజేతలను అభినందించిన లయన్స్ క్లబ్, ఫ్లైవాక్ సభ్యులు


క్రీడాకారులను సన్మానిస్తున్న ఫ్లై వాక్, లయన్స్ క్లబ్ సభ్యులు

**జడ్చర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఉస్మానియా యూని వర్సిటీలో నిర్వహించిన 10వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొని మెడల్స్ సాధించిన క్రీడాకారులను జడ్చర్ల ఫ్లైవాక్, లయన్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు ఆదిఆదివారం ఘనంగా సన్మానించారు. ప్రతిభ చాటి రామ్యశ్రీ షాట్‌పుట్‌లో సిల్వర్, డిస్కస్ త్రో రజతం మెడల్, జ్ఞానేశ్వర్ డెకత్లాన్ బంగారు, రజత పతకాలు, భవితేజ రజత పతకం అదే విధంగా జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన నందినమ్మలను ఫ్లైవాక్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో జడ్చర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కైలాష్ జవార్, దత్తుకుమార్, ఫ్లైవాక్ అసోసియేషన్ అధ్యక్షుడు కాల్వ రామిరెడ్డి, కోచ్ శ్రీనివాస్, డానీ, కడమంచి చెన్నయ్య, కరాటే శ్రీను, స్వామి క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఐజేయు నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే సన్మానం

**జడ్చర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** ఇటీవలే ఏర్పడిన టియుడబ్ల్యుజెఐజేయు జడ్చర్ల నియోజకవర్గ కమిటటికి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జడ్చర్లలోని చంద్రగార్డెన్ అధ్యక్ష, కార్యదర్శులు రాచాల నరేందర్, సందీప్‌కుమార్, కోశాధికారి పాలాది రమేష్‌తో పాటు కమిటి సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు శేఖర్, సతీష్‌రెడ్డి, నిస్సార్, వేణు, అహ్మద్, కొంగలి శ్రీకాంత్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.


కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

## దేవీ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి

-ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు


ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ఆవరణలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే 54వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు కోరారు. ఆదివారం ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలకు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే దేవీ శరన్నవరాత్రోత్సవాలకు పట్టణంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. పూజల అనంతరం నిర్వహించే అన్నప్రసాద కార్యక్రమాన్ని స్వీకరించాలన్నారు. 3వ తేదీన మార్కెట్ శివాలయం నుంచి నిర్వహించే శోభయాత్రకు పట్టణ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఓం శ్రీ రక్ష బృందం వారిచే కోలాటాలు, శ్రీ వాసవీ భజన గ్రూపు వారి భజన కార్యక్రమాలు, మహిళలతో కోలాటాల మధ్య కోలాహలంగా శోభయాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఆకుతోట మధుమోహన్, సూరంపల్లి రాధాకృష్ణ, కొట్ర బలరాముడు, డీవీ నారాయణ, పూరిశరత్‌బాబు, మిడిదొడ్డి నీలకంఠం, బాదం పరమేశ్వర్, మలిపెద్ది చంద్రశేఖర్, రాఘవేందర్, వాసు, బాబు, కిశోర్, శివకుమార్, మాచిపెద్ది సాయి శంకర్, శ్రీనివాసులు, మిడిదొడ్డి నవీన్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

## తీర్మాన్ మల్లన్నపై టీపీసీసీకి ఫిర్యాదు చేస్తాం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

**కల్వకుర్తి, సెప్టెంబర్29 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై టీపీసీసీకి ఫిర్యాదు చేస్తామని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ తీర్మాన్ మల్లన్న ఎన్నో పార్టీలు మారిన, ఎన్నో పార్టీలు అణిచివేసిన, ఎన్నో ఇబ్బందులు పెట్టిన కాంగ్రెస్ పార్టీ మాత్రం బడుగు, బలహీన వర్గాల బిడ్డ తీన్మార్ మల్లన్న అని అక్కున చేర్చుకొని పదవి అప్పగిస్తే ఆ పార్టీ నేతలనే టార్గెట్ చేస్తూ దూషించడం తీన్మార్ మల్లన్నకు తగునా అని వారు ప్రశ్నించారు. రాజకీయ పార్టీ మ్యానువల్ తెలియకపోతే తెలుసుకోవాలని, ఒక ప్రాంతం నాయకుడు మరొక ప్రాంత సమావేశానికి వస్తే ఆ ప్రాంత నాయకుల అనుమతులు తీసుకోవాలని, అది రాజకీయ సిద్దాంతమన్నారు. అక్కున చేర్చుకున్న పార్టీ నాయకులను విమర్శించడం ఎంత వరకుసమంజసమని ప్రశ్నించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన బీసీ మహాసభ సమావేశం ఒక పార్టీ వ్యూహాత్మకంగా కొందరి ద్వారా సమావేశం ఏర్పాటు చేసి పబ్బం గడుపుకుంటుందని, సమావేశానికి తీన్మార్ మల్లన్న విచ్చేసి సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై అవాకులు చెవాకులు పేలడం సరైనది కాదన్నారు. ప్రజా జీవితంలో ప్రజలు ఆదరిస్తేనే పదవులు వస్తాయని, దానిని గౌరవించడం సంప్రదాయమన్నారు. రేవంత్‌రెడ్డి చివరి ముఖ్యమంత్రి అంటున్న తీన్మార్ మల్లన్న కేసీఆర్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 10 సంవత్సరాలు కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో శ్రమిస్తే వచ్చిందని, ఎవరి దయ దాక్షిణ్యాలు కాదన్నారు. ముఖ్యమంత్రి నియామకం అధిష్టాన నిర్ణయం మేరకే ఉంటుందని, వ్యక్తిగత అభిప్రాయాలు, ఇష్టా ఇష్టాలు ఉండవన్నారు. కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ నాయకులను అవమానించి మాట్లాడిన తీన్మార్ మల్లన్నపై కల్వకుర్తికాంగ్రెస్ పార్టీ తరుపునటీపీసీసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, పుస్తకాల రాహుల్, గణేష్‌యాదవ్ ఉన్నారు.

## రెడ్‌క్రాస్ సన్నిధికి రిలయన్స్ స్మార్ట్ చేయూత

రూ. 24 వేల విలువ చేసే నిత్యావసర సరుకుల వితరణ


నిత్యావసర సరుకులు అందజేస్తున్న రిలయన్స్ స్మార్ట్ ప్రతినిధులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు29 ప్రభాతవార్త:** రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏనుగొండలో నిర్వహిస్తున్న సన్నిధి ఆశ్రమానికి స్థానిక రిలయన్స్ స్మార్ట్ చేయూతను అందించింది. ఆదివారం సన్నిధి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రిలయన్స్ స్మార్ట్ స్టోర్ మేనేజర్ రమేష్, ఏఎన్‌ఎం నర్సిములు రూ. 24 వేల విలువ చేసే బియ్యం, పప్పు, ఆయిల్, ఉప్మారవ్వ, గోధుమపిండి, ఇడ్లిరవ్వ, స్వీట్స్, జ్యూస్ తదితర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ డా. అంబటి నటరాజ్, రాష్ట్ర మేనేజింగ్ కమిటి సభ్యులు లయన్ జి. రమణయ్య, జూనియర్ రెడ్‌క్రాస్ సమన్వయకర్త లయన్ అశ్విని చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు రిలయన్స్ స్మార్ట్ నిత్యావసర సరుకులు ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఏటా సన్నిధి ఆశ్రమానికి సహకారం అందించడంపై హర్షణీయం అన్నారు. రిలయన్స్ స్మార్ట్ స్టోర్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతను ఇవ్వడంలో రిలయన్స్ స్మార్ట్ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో సన్నిధి ఆశ్రమంసూపరింటెండెంట్ వెంకటేశ్వరమ్మ, రాజేశ్వరి, రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులు నర్సిములు, శివకుమార్, సాయికుమార్, కురుమయ్య, పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారులకు అన్ని విధాల సహకరిస్తా

జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు బండల వెంకట్ రాములు

**గద్వాల సెప్టెంబర్29, ప్రభాతవార్త:** ఫుట్బాల్ క్రీడాకారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, అన్ని విధాల ఆదుకుంటామని ఉండి అన్ని విధాలు ఆదుకుంటానని జోగులాంబ గద్వాల జిల్లా నూతన అధ్యక్షులు బండల వెంకట్ రాములు యాదవ్ అన్నారు. ఆదివారం ఫుట్బాల్ స్టేడియంలో నూతన అధ్యక్షులు గా బండల వెంకట్ రాములు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండల వెంకట్ రాములు మాట్లాడుతూ 1965 నుండి గద్వాల ఫుట్బాల్ క్రీడలో గద్వాల క్రీడాకారులు రానిస్తున్నారన్నారు. గత 25 సంవత్సరాలనుండి నేను గద్వాల ఫుట్ బాల్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారికిఅవసరమైన సహాకారాలు అందిస్తూ వస్తున్నాను అన్నారు. గద్వాల ఫుట్ జట్టు లోని క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అనేక పథకాలు గెలుపొంది గద్వాలకు పేరు ప్రతిష్ఠలు తెచ్చారనీ తెలిపారు. వెంకట్ రాములు ఎన్నిక పట్ల పలువురు హర్షం జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గా బండల వెంకట్ రాములు ఎన్నిక పట్ల బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రా రెడ్డి త్యాగరాజు, రామాంజనేయులు, జయశ్రీ, తిర్మల్ తదితరులు హర్షం ప్రకటించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

◆ ఏఎస్సై ఆంజనేయులు


అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** సైబర్ నేరాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఎస్సై ఆంజనేయులు అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రం, సుభాష్‌రోడ్డులోని హనుమాన్ ఆలయం వద్ద ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, మత కలహాల గొడవలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలు, బాల్య వివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సిసి కెమెరాల ఉపయోగం మొదలగుపలు సామాజిక అంశాలపై నారాయణపేట పోలీసులు ప్రజజలకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురి కారాదని లాటరీ తగిలిందని, తక్కువ వడ్డికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్‌లు వచ్చాయని తక్కువ రేట్‌కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డిపి పెట్టుకుని వాట్సాప్‌లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాద న్నారు. మొబైల్ ఫోన్‌లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని అనుకోకుండా సైబర్ నేరాని కి గురైతే 1930 టోల్ ఫ్రీనంబర్‌కు కాల్‌చేసి ప్రజలకుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, పిసి హన్మంతు, హెచ్‌జి శ్రీనివాసులు, యువకులు పాల్గొన్నారు.

## పంట పొలంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**లింగాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** ఓ వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని శవం లభ్యమైన సంఘటన లింగాల మండల కేంద్రంలో ఆదివారం వెలుగు చూసింది. మండల కేంద్రంలోని ధారారం వెళ్లే మార్గంలో రోడ్డుకు కొంత దూరంలోని వ్యవసాయ పొలంలో గొర్రెల కాపరులు గొర్రెలను మేపుతుండగా పొలం గట్టు గడ్డిలో మృతదేహం ఉన్నట్లు గమనించిన వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించారు. మృతుడి వయసు 30 నుండి 35 ఉండగా ఒంటిపై నీలపు రంగు ప్యాంటు, గళ్ల షర్ట్, కుడిచేతిలో సెల్‌ఫోన్ కలిగి ఉన్నది. సమాచారం తెలుసుకున్న ఎస్సై జగన్‌మోహన్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని అచ్చంపేట మార్చురీకి తరలించారు. శవం ముఖంపై గుర్తు పెట్టకుండా ఉండడంతో రెండు మూడు రోజుల కిందట జరిగినట్లుగా తెలుస్తుంది. దీంతో సెల్ ఫోన్ ఆధారంగా మృతుడు వివరాలు తెలుసుకోవడానికి పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు29 ప్రభాత వార్త :** ఆదర్శ ఉన్నత పాఠశాల నారా యణపేట 1988,1999 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత, ఆదివారం శ్రీలక్ష్మి, బంకట్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో వారి తీపి జ్ఞాపికలను గుర్తు చేసు కుని, ఒకరిని ఒకరు పూర్వ విద్యార్థులు పలకరించుకుని సంతోషంలో మునిగి తేలారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసు కున్న వారంతా ఒకరికొకరు పలకరించుకుని వారి జీవన స్థితిగతులు పంచు కుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణ, రాఘవేంద్రచారి, జీఎస్ వెంకటేష్, శశిధర్, సుదర్శన్, సక్సేనా, వీరన్న, జనార్ధన్, వెంకటేశ్వరరెడ్డి, శశికళ, శ్రీలత, పూర్వ విద్యార్థులు జితెందర్ పటేల్, బాలరాజు, మమత, శైలజ, కవిత, సతీష్, సురేష్‌రెడ్డి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## లంబాడీల మహాగర్జన జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం


భీక్యా నాయక్‌ను సన్మానిస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

**భూత్పూర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** లంబాడీల మహాగర్జన జిల్లా ఉపాధ్యక్షుడు, భూత్పూర్ మున్సి పల్ పట్టణంలోని మూడో వార్డు వాల్యాతండాకు చెందిన భీక్యానాయక్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలోని లంబాడ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) జిల్లా కార్యాలయంలో ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఉమా శంకర్ ఎంపిక



**పెబ్బేరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సీని యర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టును ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా నుంచి 300 క్రీడాకారులు పాల్గొనగా 16 మంది క్రీడాకా రులను రాష్ట్రస్థాయికి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన ఉమాశంకర్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆదివారం ఒక ప్రకటనలో హ్యాండ్ బాల్ అసోసి యేషన్ జనరల్ సెక్రటరీ పి శంకర్ నాయక్ తెలియజేశారు. ఈ నెల 9,10,11 తేదీల్లో జరిగే అంతర్ జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఉమ్మడి జిల్లా జనరల్ సెక్రటరీ రవి నాయక్ తెలియజేశారు.

## నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్‌చైర్మన్, డైరెక్టర్లకు సన్మానం



**పెబ్బేరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** పెబ్బేరు మార్కెట్ యార్డ్‌కు నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ గౌని ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి, వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ కృష్ణయ్య శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములుయాదవ్, గౌనియుగేందర్ రెడ్డి, రాంపురం సహదేవుడు, కృపాకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రాజురెడ్డి, ఆశన్న నాయుడు, విజయ్‌గౌడ్, శేరుపల్లి రవి, రాముడు, గోవింద్, రామచంద్రయ్య, భారత్ కుమార్, టిశివ, గంధం అంజి, తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ఏదుల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎంపిక

**గోపాల్‌పేట సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా కార్యాలయం నందు ఆదివారం రోజు ఏదుల మండల సమావేశం ఏర్పాటు చేసుకుని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండల అధ్యక్షునిగా విజయ్ కుమార్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా వినయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఏదుల మండల తపస్ ప్రాథమిక సభ్యులు ఎన్నుకున్నట్లు తపస్ జిల్లా అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు పేటలో మానవతా యోగ, ఆరోగ్య వైద్య శిబిరం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో నేడు విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస ఆధ్వర్యంలో ఆరోగ్య జీవన విధానాన్ని అందించి, హోమియోపతి యోగాలను అందుబాటులోకి తీసుకుని వచ్చి వైద్యంతో పాటు ప్రజలలో ఆరోగ్య చైతన్యం, అవగాహన కల్పించి అందరికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా గత 32 ఏళ్లుగా నిరిర్వామంగా కృషి చేస్తూ దేశ వ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇప్పుడు మన ప్రాంతానికి నారాయణపేట విచ్చేయనున్నారు. శిబిరంలో భాగంగా కీళ్లనొప్పులు, మధుమేహం (షుగర్), బిపి, ఆస్తమా, ఫిట్స్, పక్షవాతం, క్యాన్సర్, స్త్రీల వ్యాధులు, పిల్లలో బుద్ధిమాంద్యం వంటి అన్ని రకాల వ్యాధులకు నిపుణులైన హోమియోపతి వైద్యులచే చికిత్స చేయబడును. ఉదయం 5 గం.ల నుంచి 7.30 గం.ల వరకు యోగా, 8.30 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు ఆరోగ్య వైద్య శిబిరం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులుగా అబ్దుల్ జహీద్

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులుగా మండల కేంద్రమైన కోయిల్‌కొండకు చెందిన తెలంగాణ ఉద్యమనేత అబ్దుల్ జహీద్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల జిల్లా సంఘం అధ్యక్షులు జిటి కృష్ణయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శివన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు అజీమ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల తెలంగాణ ఉద్యమకారులు సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు అబ్దుల్ జాహిత్‌తో పాటు మండల ఉపాధ్యక్షులుగా మంగ్యానాయక్, ఇబ్రహీంనగర్, గ్రామానికి చెందిన మడుగు వెంకటయ్యను ప్రధాన కార్యదర్శిగా కావలిగోపాల్, కార్యదర్శులుగా ఎన్.లక్ష్మారెడ్డి, తుకారాం నాయక్, ఎల్.మోహన్‌నాయక్, ప్రచార కార్యదర్శి భరత్‌గౌడ్, కోశాధికారి దుబ్బ రాజేశ్వర్‌రెడ్డి, గౌరవ సలహాదారుగా మల్లయ్య యాదవ్, కార్యవర్గ సభ్యులుగా కొండన్నగౌడ్, రాందాస్ నాయక్, మల్లేష్ యాదవ్, తిరుపతయ్య, హరిసింగ్ నాయక్, జిల్లా కార్యదర్శులుగా సుదర్శన్ నాయక్, వై. రఘుగౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్న దృశ్యం

# ముంచుకొస్తున్న నిమోనియా ముప్పు

- ఆసుపత్రుల్లో పెరుగుతున్న చిన్నారులు
- ప్రతి 10 మంది పిల్లల్లో నలుగురికి నిమోనియా
- పిల్లల్లో రోగ నిరోధకశక్తి పెంచాలంటున్న నిపుణులు




డాక్టర్ మంచుకొండ రంగయ్య

**హైదరాబాద్ సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** నగరంలో చిన్నపిల్లల్లో వేగంగా వ్యాధులు తీవ్రంగా ప్రబలుతున్నాయి. ప్రతి 10 మంది పిల్లల్లో నలుగురికి నిమోనియా వ్యాధితో బాధపడుతున్నారు. దీంతో నీలోఫర్ ఆసుపత్రికి తాకిడి ఎక్కువైంది. తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నపిల్లల్లో వేగంగా వ్యాపించే అంటువ్యాధి నిమోనియా. చిన్న పిల్లల్లో జలుబు చేస్తే న్యూమోనియా వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఐదేండ్లలోపు చిన్నారుల్లో సంభవిస్తున్న మరణాల్లో 20శాతం కేవలం న్యూమోనియా కారణంగానే చనిపోతున్నారని జరుగుతున్న సంఘటనలు, వైద్యులు ఇచ్చే నివేదికలు తెలుపుతున్నాయి. నీలోఫర్ ఆసుపత్రికి నిమోనియాతో వచ్చే పిల్లల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. చలికాలంలో ఈ వ్యాధి మరింత విస్తరించే అవకాశం ఉంది. నిమోనియా వ్యాధి ప్రతి సంవత్సరం సుమారు నాలుగు లక్షల మంది చిన్నారులను ఈ వ్యాధి కబళిస్తోంది. ఏటా 45 కోట్ల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారు. వీరిలో 40 లక్షల మంది మృతి చెందుతున్నారు. మృతుల్లో చిన్నపిల్లలు 16 లక్షల మంది వరకు ఉంటున్నారు. ప్రతి నిమిషానికి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులు 100 మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ప్రతి గంటకు 50 మంది పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. దేశంలో ఇదే అతిపెద్ద ప్రాణాంతక వ్యాధిగా తయారైంది. చిన్నపిల్లల్లో జలుబు చేస్తే న్యూమోనియా సోకే ప్రమాదం అధికంగా ఉంది. ఈ వ్యాధి సోకిందంటే పిల్లలు శ్వాస తీసుకోవడానికి అనేక ఇబ్బందులు పడతారని, వారిలో ఆయాసం ఎక్కువగా కనిపిస్తోంది. చల్లగాలి తగిలినా, చల్లని పదార్థాలు తీసుకున్నా నిమోనియా లక్షణాలు బయటపడతాయి. ఈ వ్యాధి సాధారణంగా వర్షాకాలం, శీతాకాలంలో ప్రబలుతోంది. ఊపిరితిత్తుల్లో నిమ్ము చేరడం వల్ల తీవ్రమైన దగ్గు.. దుర్వాసనతో కూడిన కఫం, సక్రమంగా ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి. ఈ వ్యాధి ముదిరితే మరింత ప్రమాదకరం. కొంతమందికి అస్తమా తీవ్రరూపం దాల్చి నిమోనియాగా మారుతుంది. ఊపిరితిత్తుల చుట్టూ వ్యర్థాలు చేరిపోయి, బ్యాక్టీరియా పెరగడం వల్ల న్యూమోనియా వస్తుంది.

**నీలోఫర్ ఆసుపత్రికి పెరుగుతున్న రోగులు..**

నీలోఫర్ ఆసుపత్రికి నిమోనియా వ్యాధితో బాధపడుతున్న వారి చేరికతో కిటకిటలాడుతోంది. పిల్లల సంఖ్య పెరుగుతుండడంతో సంఖ్య కాస్తా 60 శాతంగా ఉంది. అత్యవసరమైన పిల్లలకు ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకుని చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం న్యూమోనియా పిల్లలకు త్వరగా వచ్చే అవకాశాలు అధికంగా ఉందని, తల్లిదండ్రులు పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆర్‌సివీ వల్ల నిమోనియా వస్తుందది. సైఫ్టోకోకస్ బ్యాక్టీరియాతోనూ ఈ వ్యాధి సంక్రమిస్తుందది. నిమోనియా రెండు రకాలున్నాయి. వ్యాధి నిరోధక శక్తి తగ్గినప్పుడు నిమోనియా వస్తుంది. దీన్ని కమ్యునిటీ అక్వైర్డ్ నిమోనియా అంటారు. రెస్పిరేటరీ పిన్ననషియల్ వైరస్ రైవోవైరస్, ఇన్‌ఫ్లూయెంజా వైరస్ దీనికి కారణం. ఇతర వ్యాధుల చికిత్స కోసం ఆసుపత్రులలో అత్యధికకాలం ఉన్నవారిలో వచ్చే నిమోనియా హాస్పిటల్ అక్వైర్డ్ న్యూమోనియా అంటారు.

**నిమోనియా వ్యాధిపై అవగాహన అవసరం**
**డాక్టర్ మంచుకొండ రంగయ్య**

నిమోనియా వ్యాధిపై ప్రజల్లో సరైన అవగాహన లేదని ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, విద్యానగర్‌లోని న్యూయో బీబీసీ చిల్డ్రన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మంచుకొండ రంగయ్య తెలిపారు. ఈ వ్యాధి తీవ్రతకు గుర్తించి ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించినట్లయితే లక్షలాది మంది పిల్లల్ని కాపాడుకోవచ్చునని, న్యూమోనియా వ్యాధి విషయంలో ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోకపోవడం, వ్యాధికి గురైన తర్వాత సరైన సమయంలో వైద్యం అందకపోవడం కారణంగా పసిపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారని, దేశంలో నిమోనియా భారినపడి చనిపోతున్న పిల్లలంతా ఐదేండ్లలోపు వారే కావడం మరింత విషాదమని, ఈ మధ్య కాలంలోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యుహెచ్ఓ), యూనిసెఫ్‌లు ఆందోళన వ్యక్తం చేశాయని అన్నారు. శ్వాసక్రియలో అత్యంత కీలకమైన ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్షన్‌కు గురికావడమే నిమోనియా అంటు వ్యాధి అని, ఇన్‌ఫ్లూయెంజా బ్యాక్టీరియా వల్ల అది ఒకరి నుంచి ఒకరికి వ్యాపించడం, దగ్గడం, తుమ్మడం, ద్వారా ఎక్కుగా ఇది ఎదుటివారి నుంచి పిల్లలకు సోకుతుంది. దీని వల్ల ఊపిరితిత్తుల్లో నీరులేక కళ్ళె చేరడంతో పాటు శ్వాసగ్రంధులు మూసుకుపోతాయి. ఫలితంగా వారు ఊపిరి తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. దీంతో నిమోనియా వైరస్ వారిలో వేగంగా ప్రవేశిస్తోంది. ఈ వ్యాధి సోకినవారు దగ్గినప్పుడు వారిలో ఉండే వైరస్ గాలి తుంపర్ల ద్వారా ఇతరులు ఊపిరితిత్తుల్లోకి చేరుకుంటాయి. కొద్దిమందిలో మాత్రమే వ్యాధి ప్రబలే అవకాశం ఉంది. ఈ వ్యాధి ఇతరులకు రాకుండా ఉండాలంటే దగ్గినప్పుడు మోహానికి అడ్డంగా రుమాలు ఉంచుకోవడం ఎంతైనా ఉంది.

**నిమోనియా చికిత్స ఎలా అందిస్తారు..**

యాంటిబయోటిక్స్ ఇవ్వడం ద్వారా ఏడు నుంచి పది రోజుల్లో నిమోనియా వ్యాధిని తగ్గించవచ్చు. అన్ని రకాల నిమోనియాకు చికిత్స ఒకేలా ఉండదు. వ్యాధి కారణాలను, లక్షణాలను అనుసరించి చికిత్స అందిస్తారు. అలాగే దీనికి అనేక వ్యాక్సీన్‌లు అందుబాటులోకి వచ్చాయి. వ్యాధి తీవ్రతను బట్టి ఇంజెక్షన్‌ల రూపంలో యాంటి బయోటిక్స్‌ను ఇస్తారు. కనీసం పది రోజులు ఇలా మందులు వాడాలి. ఈ సమయంలో ఫ్లుయిడ్స్ ఆక్సిజన్ కూడా అవసరమవుతాయి. పది రోజుల తర్వాత మళ్లీ పరీక్షలను నిర్వహించి ఆసుపత్రిలోనే ఉంచి, చికిత్స అందించాలి. అవసరమైతే చికిత్సను బట్టి ఐసీయులో ఉంచి చికిత్స అందించాల్సి ఉంటుంది.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి...**

చిన్న పిల్లలకు వర్షాకాలంలో వర్షపు నీళ్ళ, చలిగాలి తగలకుండా చూడాలి. శానిటైజర్, మాస్కులు ధరించాలి. ఐస్‌క్రీమ్‌లు, కూల్‌డ్రింక్‌కు దూరం ఉండాలి. చల్లగా ఉండే ఆహార పదార్థాలను పెట్టకూడదు. పొగతాగే వాళ్ళకు దూరం ఉండాలి. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. పిల్లలను ఎత్తుకునేముందు, వారికి ఆహారం తినిపించేటప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. పిల్లలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. జనం గుంపులుగా ఉండే చోట్లకు పిల్లలను తీసుకెళ్ళకూడదు. తుమ్ము, దగ్గు వచ్చినప్పుడు పిల్లలకు దూరం ఉండాలి. పిల్లలకు ఐదేండ్లు దాటే వరకు తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలి.

# మనదేశంలోనే కులవ్యవస్థ : జస్టీస్ రాధారాణి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ కేవలం మన దేశంలోనే ఉందని, ఇది క్యాన్సర్, ఎయిడ్స్ జబ్బులకంటే ప్రమాదకరమైన జబ్బుగా మారిందని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం(కెవిఎస్ఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు రాష్ట్ర కార్యదర్శి ఎం.దశరథ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ రాధారాణి మాట్లా డుతూ ఓ వైపు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగు తుంటే మరోవైపు కులాదిపత్యంతో దాడులు, దౌర్జన్యాలు, కులదుహం కార హత్యలు పెరుగుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసమాజం, ప్రభు త్వం ఇలాంటి దుర్మార్గాలను సహించకూడదన్నారు. కుల మతాంతరవివాహాలు చేసుకున్న దంపతులు ఆర్థికంగా ఎదుగుతూ తమ అత్త, మామ, తల్లిదండ్రులను కంటి రెప్పలా కాపాడుతూ సమాజంలో మిగతావారికి ఆదర్శంగా నిలబడాలన్నారు. తమ పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వయం ఉపాధి జీవిత గ్యారెంటీనే సార్ధకం చేసుకోవాలన్నారు. ప్రభుత్వాలు పౌర సహజ ప్రోత్సా హం అందే విధంగా కృషి చేయాలన్నారు. ఒంటరి తనం ఏదో తప్పు చేసిన మానసిక స్థితి నుంచి బయటపడాలన్నారు. నాటి సంఘసంస్కర్తలు అందరూ ఆదర్శంగా వివాహాలనే చేసుకున్నారన్నారు. విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ మనుధర్మశాస్త్రం మనుషులను ముక్కలుగా చేసిందని, కులాలు, మతాల గీతలు గీసుకుని ప్రపంచాన్ని చూడలేక దేశం వెనుక పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి పూర్వ సంపాదకులు ఎస్.వినయకుమార్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, కులనిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.వహీద్, కార్యదర్శి కృష్ణచంద్, ఉపాధ్యక్షురాలు జ్యోతి, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరూరి కుమార్, ఎం.ప్రకాశ్ కరత్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉసిల్ల కుమార్, గందం మనోహర్, బి.సుబ్బారావు, కెవిఎస్ఎస్ నాయకులు చింతకింది అశోక్, ఐలాపురం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో రెండోదశ డిపిఆర్‌లు రెడీ !

- అన్నికారిడార్ల డిపిఆర్‌లకు తుదిమెరుగులు
- అధికారులతో కలిసి పురుగతిని సమీక్షించిన సిఎం రేవంత్‌రెడ్డి
- నాగోల్-శంషాబాద్ పొడవు 36.6 కి.మీ
- భూగర్భంలో నిర్మాణం 1.6 కి.మీ


మెట్రో రైల్ రెండోదశ విస్తరణ గురించి వివరిస్తున్న అధికారి ఎన్వీఎస్.రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** మెట్రో రైల్ రెండో దశ డిపిఆర్‌ల తయారీ పురోగతిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొద్ది రోజుల క్రితం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్‌శాఖ సీనియర్ అధికారులతో సమీక్షించారు. హైదరాబాద్ ఏయిర్‌పోర్టు మెట్రో రైల్ లిమిటెడ్ ఎండి ఎన్వీఎస్‌రెడ్డి మెట్రో రెండో దశ కారిడార్‌ల అలైన్‌మెంట్, ముఖ్యమైన ఫీచర్లు, స్టేషన్లు మొదలైన వాటిపై సవివరమైన ప్రెజెంటేషన్ ఇచ్చారు. అన్ని కారిడార్‌లకు సంబంధించిన డిపిఆర్‌లకు తుది మెరుగులు దిద్దుతున్నామని, ట్రాఫిక్ అంచనాల విషయంలో హెచ్ఎండిఎ హైదరాబాద్ మెట్రో పాలిటిన్ ఏరియాకి సిద్దం చేస్తున్న కాంప్రహెన్సివ్ మొబిలిటి ప్లాన్ ట్రాఫిక్ అధ్యయన నివేదిక కోసం హెచ్ఎఎంఎల్ ఎదురుచూస్తుందని ఎండి సీఎంకు తెలియజేశారు. మెట్రో మార్గాలలో ట్రాఫిక్ అంచనాలను సీఎంతో క్రాస్‌చెక్ చేయాల్సి ఉంటుంది. రెండోదశ మెట్రో కారిడార్‌ల కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం డిపిఆర్‌ను సమర్పించడానికి ఇది తప్పనిసరి. గతంలో సీఎం నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయించిన ప్రకారం... ఏయిర్‌పోర్టు మెట్రో అలైన్‌మెంట్ ఇప్పుడు ఆరాంఘర్, 44.వ,నెంబర్ జాతీయ రహదారిలోని కొత్త హైకోర్టు ప్రాంతం మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకునేలా ఖరారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ ప్రత్యామ్నాయాల గురించి లోతైన చర్చల తరువాత సీఎం మెట్రో రెండో దశ కారిడార్‌ల విస్తృత కాంటూర్‌లను ఆమోదించారు. అవి క్రింది విధంగా ఉన్నాయి. కారిడార్-4 : నాగోల్ ఆర్‌జిఐ 36.6 కిలోమీటర్లు, కారిడార్-5 రాయదుర్గ-కోకాపేట్ నియోపోలీస్ 11.6కి.మి, కారిడార్-6 ఎంజిబిఎస్-చాంద్రాయణగుట్ట 7.5 కిమి,కారిడార్-7 మియాపూర్-పటాన్‌చెరు 13.4 కిమీ కారిడార్-8 ఎల్‌బినగర్-హయత్‌నగర్ 7.1 కి.మీ. కారిడార్ 9 ఆర్‌జిఐ-ఫోర్త్‌సిటీ 40.కి.మి. కారిడార్-4 నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు దాదాపు 36.6కిమీ పొడవును కవర్ చేస్తుంది. ఎల్‌బినగర్, కర్మన్‌ఘాట్, ఓవైసి హాస్పిటల్, డిఆర్‌డిఓ, చాంద్రాయణగుట్ట, మైలార్ దేవుపల్లి, ఆరంఘర్, న్యూహైకోర్టు, శంషాబాద్ జంక్షన్ ద్వారా ఎన్‌హెచ్ మీదుగా ఈ మార్గం ఉంటుంది. ఈ ఏయిర్‌పోర్టు లైన్ వరుసగా నాగోల్, ఎల్‌బినగర్, చాంద్రాయణ్‌గుట్టవద్ద ఉన్న అన్ని మెట్రోలైన్‌లకు అనుసంధానించబడుతుంది. మొత్తం 36.6కిమిపొడవులో 35.కిమి ఎలవిఏట్ చేయబడుతుంది. అలాగే 1.6కిమి మార్గం భూగర్భంలో వెళ్తుంది. ఈ మార్గంలో భూగర్భ స్టేషన్ అయిన ఏయిర్‌పోర్టు స్టేషన్ సహా మొత్తం 24 మెట్రో స్టేషన్లు ఉంటాయి. కారిడార్ 5 రాయదుర్గ్ మెట్రోస్టేషన్ నుంచి కోకాపేట్ నియోపోలీస్ వరకు బయో డైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ, నానక్ రాంగూడ జంక్షన్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కోకాపే నియోపోలీసు మీదుగా బ్లూలైన్ పొడగింపుగా నిర్మించబడుతుంది. ఇది మొత్తం ఎలివేటెడ్ కారిడార్. ఇందులో దాదాపు 8.స్టేషన్లు ఉంటాయి. కారిడార్ 6 ఎంజిబిఎస్‌నుంచి చాంద్రాయణ్‌గుట్ట వరకు గ్రీన్‌లైన్ పొడగింపుగా నిర్మించబడుతుంది. ఎంజిబిఎస్ నుంచి 7.5 కిమీ లైన్, ఓల్డ్ సిటీలోని మండి రోడ్ మీదుగా దారుల్‌షిఫా జంక్షన్, శాలిబండ జంక్షన్, ఫలక్‌నూమా మీదుగా ప్రయాణిస్తుంది. సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్ నుంచి 500 మీటర్ల దూరంలో ఉన్నప్పటికి ఈ పేర్లనే వాటి చారిత్రక ప్రాఉమఖ్యత కారణంగా స్టేషన్ పేర్లుగా ఉంచడం జరుగుతుంది. ప్రస్తుతం దారుల్‌షిఫా జంక్షన్ నుంచి శాలిబండ జంక్షన్ మధ్య 60.అడుగుల రోడ్డు శాలిబండ చాంద్రాయణ్ గుట్ట వరకు 80.అడుగుల రోడ్డు ఏకరీతిగా 100 అడుగులకు విస్తరించడం జరుగుతుంది. స్టేషన్ ఉండే ప్రాంతాలలో మాత్రం రోడ్డును 120 అడుగులకు విస్తరించడం జరుగుతుంది.రోడ్డు విస్తరణ మెట్రో అలైన్‌మెంట్‌లో దాదాపు 1100 ఆస్థులు ప్రభావితం అవుతున్నాయి. 400 ఆస్థులకు ఇప్పటికే నోటీఫికేసన్లు జారీచేశాం మిగిలినవి పురోగతిలో ఉన్నాయి. ఈ మార్గంలో దాదాపు 103 మతపరమైన వారసత్వ ఇతర సున్నితమైన నిర్మాణాలు ఉన్నాయి. వాటన్నింటికి తగిన ఇంజనీరింగ్ పరిష్కారాలు మెట్రో పిల్లర్ సర్దుబాటు ద్వారా అవి భంగం కాకుండా చూస్తున్నాము. ఇది దాదాపు 6.స్టేషన్లతో పూర్తి ఎలివేటెడ్ మెట్రో కారిడార్. కారిడార్ 7 ముంబై హైవేప రెడ్‌లైన్ పొడిగింపుగా నిర్మించబడుతుంది. ప్రస్తుతం ఉన్న మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి ప్రారంభించి పటాన్ చెరు వరకు ఉన్న 13.4 కిమి లైన్ ఆల్విన్ ఎక్స్ రోడ్డు, మదీనాగూడ, చందానగర్, బీహెచ్ఇఎల్, ఇక్రిసాట్ మీదుగా వెళ్తుంది. ఇది దాదాపు 10 స్టేషన్లతో ఉండే పూర్తి ఎలివేటెడ్ కారిడార్.కారిడార్ 8 విజయవాడ హైవేపై ఎల్‌బినగర్ వైపు నుంచి రెడ్‌లైన్ పొడిగింపుగా నిర్మించడం జరుగుతుంది. ఎల్‌బినగర్ నుంచి హయత్‌నగర్ వరకు 7.1 కిమి కారిడార్ చింతలకుంట, వనస్థలిపురం, ఆటోనగర్, ఆర్టీసి కాలనీల మీదుగా వెళ్తుంది. ఈ పూర్తి ఎలివేటెడ్ కారిడార్‌లో దాదాపు 6 స్టేషన్లున్నాయి. సీఎం ప్రత్యేక దృష్టిసారించిన ఫోర్త్‌సిటీ మెట్రో కనెక్టివిటి లైన్‌కోసం అనేక ఆకర్షణీయమైనఫీచర్లతో వినూత్న రీతిలో డిపిఆర్ తయారు చేస్తున్నాము. కొన్ని నెలల్లో కేంద్ర ప్రభుత్వ అనుమతుల కోసం దీన్ని సమర్పించడం జరుగుతుంది. రూ.8 వేల కోట్లతో కలిపి మొత్తం రెండోదశ ప్రాజెక్ట్‌కు అయ్యే వ్యయం దాదాపు రూ.32.237కోట్లు+8వేల కోట్లుగా అంచనా వేయబడింది. ఇతర మెట్రో రైల్ ప్రాజెక్టుల మాదిరిగానే తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా అమలు చేయడానికి ప్రతిపాదించబడింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్‌రెడ్డి, హెచ్ఎండిఎ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసి కమిషనర్ అమ్రాపాలి, ఇతర అధికారులు ఈ చర్చలో పాల్గొన్నారు.

## పాత నేరస్థుడి హత్య

**ముషీరాబాద్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** పాత నేరస్థుడిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగింది. సీఐ, స్థానికుల కథనం ప్రకారం ముషీరాబాద్‌లోని భరత్‌నగర్‌లో నివసించే మహ్మద్ బషీర్(30) రోజు కూలీగా పనిచేసేవాడు. చిన్నతనం నుండి అల్లరి చిల్లరిగా తిరేగే బషీర్‌కు దుర్వ్యసనాలు ఉండటమే కాకుండా పలు నేరాలలో ముద్దాయిగా ఉన్నాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి డీబీఆర్ మిల్ వద్ద బషీర్‌ను ఎవరో గొంతు కోసి హత్య చేశారని, అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సీఐ తెలిపారు. ఎవరు హత్య చేశారు, ఎందుకు హత్య చేశారు అనే విషయాలు దర్యాప్తులో తెలియాల్సి ఉందని సీఐ పేర్కొన్నారు.

## కళాశాల బస్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

**మలక్‌పేట ,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారుడిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి సంబంధించిన నర్సింగ్ కళాశాల బస్సు ఢీకొనడంతో మృతి చెందిన సంఘటన చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం డబిల్ పుర కోమట్ వాడికి చెందిన దాసకొండ ఉమేష్ (35) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మలక్ పేట వద్ద యశోద ఆసుపత్రికి సంబంధించిన నర్సింగ్ కళాశాల బస్సు యశోద ఆసుపత్రి నుంచి దిల్ షుక్ నగర్ వెళ్తూ ద్విచక్ర వాహనదారుడుని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు చాదర్ ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# రియల్ రంగంపై హైడ్రా ఎఫెక్ట్

- భారీగా తగ్గిన రిజిస్ట్రేషన్లు
- ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్, ప్రభుత్వ స్థలాల్లో హద్దులు తెలియక అయోమయం
- కొనుగోలుకు జంకుతున్న జనం



**హైదరాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** అక్రమ నిర్మాణాలపై హైడ్రా విసిరిన పంజా రియల్ రంగంను తాకింది. జోరుమీద ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారం హైడ్రా కూల్చివేతలతో తగ్గుముఖం పట్టింది. ఏస్థలాలు ఎలాంటివో తెలియక అయోమయంలో పడిపోయిన జనం రియల్‌రంగలో పెట్టుబడులు పెట్టేందుకు విముఖత చూపుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్లు భారీగా తగ్గిపోయాయి. నిత్యం జనాలతో కిక్కిరిసే రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ప్రస్తుతం జనాలు లేక వెళవెళబోతున్నాయి.

మేడ్చల్ జిల్లా పరిధి నగర శివారు, ఔటర్ రింగు పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుంది. రియల్‌రంగంలో పేరుగాంచిన అనేక కార్పొరేట్ సంస్థలు ఔటర్ పరిసర ప్రాంతాల్లో లేఅవుట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, హైరైజ్ టవర్ల నిర్మాణం చేపట్టారు. లేక్‌వ్యూ పేరుతో గేటెడ్ విల్లాలను సైతం నిర్మిస్తున్నారు. కొనుగోలుదారుల సంఖ్య గణనీయంగా ఉండడంతో రిజిస్ట్రేషన్లు అదే స్థాయిలో జరిగాయి. ఇదంతా హైడ్రా రాకముందు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్, ప్రభుత్వ స్థలాల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా నిర్దాక్షిణ్యంగా కూల్చివేడం రియల్‌రంగపై తీవ్ర ప్రభావం చూపింది. కొనుగోలు చేసేందుకు జనాలు ఆసక్తి చూపకపోవడంతో క్రయవిక్రయాలు తగ్గి రిజిస్ట్రేషన్ కార్యాలయాలు బోసిపోతున్నాయి.

**అవగాహన లేక...**

రియల్‌వ్యాపారులు వ్యాపారం కోసం అనేక విధాలుగా జనాలను ఆకట్టుకుంటారు. అందులో ప్రధానమైనది 'లేక్‌వ్యూ' అని చెప్పవచ్చు. లేక్‌వ్యూ అనగానే ఎగబడి కొనుగోలు చేశారు. అయితే అదే కొంతమంది పాలిట శాపంగా మారింది. చెరువుల విస్తీర్ణం.. సదరు చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జన్ల పరిధిపై చాలమందికి అవగాహనం లేకపోవడం, ఎన్నడూ ఎఫ్‌టిఎల్, బఫర్‌లలో చర్యలు చేపట్టకపోవడమే ఇందుకు కారణమై ఉండవచ్చు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రంగనాథ్ మరుసటి రోజు నుండే చెరువుల విస్తీర్ణం, ఎఫ్‌టిఎల్, బఫర్‌ల ఆక్రమణలపై ఆరా తీసి చర్యలు చేపట్టడంతో ఒక్కసారిగా జనాలు ఎఫ్‌టిఎల్, బఫర్‌పై చర్చించుకోవడం మొదలుపెట్టారు.

**హద్దులు తెలియక...**

ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వేచేసి ఆయా చెరువుల హద్దులు ఏర్పాటు చేయడంతో పాటు చెరువులు, నాలాల, విస్తీర్ణం, ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ల పరిధిని తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేసి ఉంటే జనాల్లో కాసింత అవగాహన వచ్చి ఉండేది. అదే సమయంలో హద్దులు తెలిసేవి. చెరువుల వివరాలు వెబ్‌సైటలో ఉన్నాయని పేర్కొంటున్నప్పటికి అందరికి అది వెసులుబాటుకాక అయోమయానికి గురవుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఉన్న ఫ్లాట్లు, ఇండ్ల స్థలాలు, విల్లాలు కొనుగోలు చేసేందుకు జంకుతున్నారు. అయితే ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంటే మరలా రియల్‌రంగం పుంజుకునే అవకాశం లేకపోలేదు.


వండర్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌ను అందుకుంటున్న బాలనర్తకి వేక్షాహ్నిక, గురువు సుధాకర్

## కూచిపూడి నృత్యంలో బాలనర్తకి వేక్షాహ్నిక వండర్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

**రవీంద్రభారతి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** అతిపిన్న వయస్సుల్లోనే కూచిపూడి నృత్యప్రదర్శన లో ఆదివారం కళాంజలి కూచిపూడి డ్యాన్స్ అకాడమీకి చెందిన బాలనర్తకి వేక్షాహ్నిక పంచాది అత్యంత ప్రతిభను చాటుకొని వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో పేరు నమోదుచేసుకుంది. నృత్య గురువు ఎస్.సుధాకర్‌రెడ్డి నేతృత్వంలో, సౌత్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ ఆఫ్ ఇంటర్నేషనల్ వండ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ డా.జ్యోతిరంగా పర్యవేక్షణలో చిన్నారి కళాకారిణి గంటసేపు నిర్విరామంగా పలు అంశాలతో కూచిపూడి నృత్యప్రదర్శన కావించి రికార్డ్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా నృత్య గురువు సుధాకర్‌రెడ్డి వేక్షాహ్నిక తల్లిదండ్రులు డివి ప్రసాద్, శ్వేతలను అభినందిస్తూ పిల్లలు కేవలం చదువుతోపాటు శాస్త్రీయనృత్యకళల్లో రాణించేందుకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని కోరారు.

# మూసీ బాధితులకు పార్టీల భరోసా

- హామీ ఇచ్చిన బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్
- పార్టీల వారీగా బాధితులతో సమావేశం
- ఇండ్లు కాపాడాలని బాధితుల వేడుకోలు
- కూల్చివేతలను వ్యతిరేకిస్తామన్న నాయకులు
- బిజెపి నాయకుల వంటావార్పు
- బాధితులతో ఎమ్మెల్యే సమావేశం
- అండగా ఉంటామని కాంగ్రెస్ భరోసా


సమస్యను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి వివరిస్తున్న బాధితుడు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** మూసి పర్యాయక ప్రాంతంలో వారం రోజులుగా జరుగుతున్న కూల్చివేత ప్రక్రియలకు సంబంధించి పలు రాజకీయ పార్టీల నాయకులు బాధితులకు బాసటగా నిలుస్తున్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలతో పాటు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఇండ్ల కూల్చివేతకు తాము వ్యతిరేకమంటూ బాధితులకు భరోసా కల్పిస్తున్నారు. ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ పరిధిలోఉన్న నివాసాలను కూల్చివేసేందుకు మూసి రివర్‌ఫ్రంట్, రెవెన్యూ అధికారులు నాలుగు రోజులుగా మార్కింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. తమ నివాసాలు కూల్చివేస్తే ఎట్లా బతికేది అంటూ బాధితులు పార్టీ నాయకులను ప్రాదేపడుతున్నారు. మా జీవితాలతో చెలగాటం ఆడవద్దని నివాసాలను కాపాడాలని పార్టీ నేతల కాళ్ల పట్టుకుంటున్నారు. మల్కాజ్గిరి ఎంపీ, బీజేపీ జాతీయ నాయకుడు ఈటెల రాజేందర్, కార్పొరేటర్లు రాధాధీరథరెడ్డి, పవన్‌కుమార్, రంగ నరసింహగుప్తా, ప్రియమహేశ్వర్ రెడ్డి, చింతల అరుణాసురేంద్రనాథ్‌యాదవ్, టిఆర్ఎస్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్‌రెడ్డి టిఆర్ఎస్ నాయకులు లింగాల రాహుల్‌గౌడ్, తోట మహేష్ యాదవ్, అనంతుల రాజారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ టీపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కిగౌడ్, కాంగ్రెస్ నాయకులు శశిధర్‌రెడ్డి, లింగాల కిషోర్‌గౌడ్, విజయరంగా తదితరులు బాధితులకు భరోసా కల్పిస్తున్నారు.

**ఇల్లు కూల్చాలంటే మమ్మల్ని దాటి వెళ్లాలి:సామ**

పేద మధ్యతరగతి ప్రజల నివాసాలను కూల్చివేస్తే ఊరుకునే ప్రసక్తేలేదని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్తపేట చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్లు నాయికోటి పవన్‌కుమార్, రంగ నరసింహగుప్త హెచ్చరించారు. హైడ్రా, మూసి రివర్ బెడ్ పేరుతో ఇండ్లను కూల్చివేతను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వినాయక్‌నగర్‌కాలనీలో బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేస్తూ బాధితులతో కలిసి వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి పేదల పక్షాన నిలుస్తుందని కూల్చివేతలను తాము అడ్డుకుంటామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల ఇల్లు కూల్చాలంటే ముందుగా బిజెపి నాయకులను దాటి బుల్డోజర్లు వెళ్లాలని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేవరకూ తాము అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మూసి ప్రాంత ప్రజలకు వారం రోజులుగా కంటినిండా కునుకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల జోలికి వస్తే ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంచి రాజేష్, రుద్రాల శంకర్, వినోద్‌యాదవ్, పాల్గొన్నారు.

**మూసీ నివాసితుల సమస్యపై సిఎంతో మాట్లాడతా: మధు యాష్కీగౌడ్**

చైతన్యపురి, కొత్తపేట డివిజన్‌లోని మూసి పరివాహక నివాసతులతో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సబ్యులు మధుయష్కీగౌడ్ ఫోన్లో మాట్లాడారు. ప్రజలెవరూ భయపడవద్దని, ప్రజల ఇల్లు ఎవరు కూల్చారని భరోసా ఇచ్చారు. చైతన్యపురి కాంగ్రెస్ నాయకుడు శశిధర్‌రెడ్డితో కలిసి మూసి ప్రాంత నివాసస్థులు మధుయాష్కిగౌడ్‌కి ఫోన్ చేసి హైడ్రా కూల్చివేతల విషయంపై ఆవేదన వ్యక్తం చేయగా ఆయన వారికి ధైర్యం చెప్పారు. కూల్చివేతల విషయంలో మూసి సమీప నివాసులకు నష్టం జరగకుండా సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడతానన్నారు. అన్ని అనుమతులు తీసుకొని, ఇళ్ల నిర్మించుకున్న వారికి నష్టం జరగకుండా చూడాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదలకు ఇంటి స్థలాలు, ఇల్లు నిర్మించి ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి భయభ్రాంతులకు గురికావద్దని, నివాసస్థులతో త్వరలో సమావేశం అవుతానని అన్నారు. ప్రస్తుతం మూసి రివర్‌బెడ్‌లో ఉన్న ఇండ్లనే ఖాళీ చేయించడం జరుగుతుందని, అది కూడా ఇష్టపూర్వకంగా వెళ్లే వారికి డబల్‌బెడ్‌రూమ్ తాళం ఇచ్చి పంపించడం జరుగుతుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజలను కాపాడుకుంటుందని పేర్కొన్నారు.

**నేను భరోసాగా నిలుస్తా: ఎమ్మెల్యే**

ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ ఇంటికి నేను భరోసాగా నిలుస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇంటిపైకి బుల్డోజర్ వెళ్లాలంటే ముందు నన్ను దాటాలన్నారు. చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలో ఎమ్మెల్యే ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ఎలాంటి మార్కింగులు వేసిన మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని హామీ ఇచ్చారు. అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని ప్రజలకు ఎలాంటి నష్టం కలిగనివ్వమని అన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటం ఆడితే ఊరుకోమన్నారు. 2013 పార్లమెంట్ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు లింగాల రాహుల్ గౌడ్, తోట మహేష్ యాదవ్, అనంతుల రాజారెడ్డి, ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, బాధితులు పాల్గొన్నారు.